# కోడ్ ముగిసాక గ్యారంటీల అమలు

- ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి
- జడ్చర్లలో బిఆర్ఎస్ పార్టీకి షాక్
- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



జడ్చర్ల,మే 07 ప్రభాతవార్త : ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా గ్యారంటీల అమలుకు ఈసీ నిబంధనల మేరకు ఇబ్బంది అవుతుందని కోడ్ ముగిశాక 100 శాతం 6 గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్రిచెట్టు తండా గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రమేష్ నాయక్‌తోపాటు 20మంది కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గొల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు ఎడ్ల యాదయ్య, బోయ యాదయ్య, కుమ్మరి నరసింహులుతో పాటు 60 మంది కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆగస్టు 15లోపు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా రైతు రుణమాఫీ చేస్తారని, మహిళలకు రూ. 2500లు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, టిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు ఇసుక దంపులు తప్ప అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఎంపిగా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దు

**జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్**



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సంతోష్

గద్వాల ప్రతినిధి, మే 7 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎం ఏ ఎల్ డి కళాశాలలో పి.ఓ, ఏ.పి.ఓ, ఓ.పి.ఓ ల శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ పోలింగ్ కేంద్రలలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలన్నారు.పోలింగ్ జరిగే ముందురోజు ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి సకాలంలో సేకరించుకొని పోలింగ్ సామగ్రిని తీసుకుని వెళ్లాలన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోని, పోలింగ్ రోజు ఉదయం 5:30 కు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఉదయం 7:00 లకు పోలింగ్ ప్రారంభించలన్నారు. సమయపాలనతో అన్ని పనులను సకాలంలో పూర్తి చేసూకుంటూ ప్రతి రెండు గంటలకు అందజెయవలసిన నివేదికల వివరాలను అందజేయాలని తెలిపారు. ఈవీఎంల పనితీరులో ఏవైనా సమస్యలు తలెత్తినట్టయితే సెక్టోరియాల్ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. పోలింగ్ రోజు సాయంత్రం 6:00 గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ప్రతి ఓటరుకు టోకెన్ లు అందజేసి గేట్ మూసివేయాలన్నారు. టోకెన్‌లు జారీ చేసిన వారందరికి ఓటు హక్కు వినయోగించుకునే విధంగా చూడాలన్నారు. మాస్టర్ ట్రేనర్లు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినా తరువాత ఎన్నికల సమగ్రిని నాగర్‌కర్నూల్ తరలించి భద్రపరచలన్నారు. ఎన్నికల విధులలో ఏలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ పి.ఓ, ఏ.పి.ఓ,ఓ.పి.ఓలు ఈ.వి.యం లపై ఎన్నికలకు సంబంధించిన 17 సి ఫారం, పి.ఓ డైరీ,తదితర అంశాలపై క్షుణంగా అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డిఆర్బిఒ నర్సింగ్ రావు, పి.ఓ లు,ఏ.పి.ఓ లు, ఓ.పి.ఓ లు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గొర్రెలు మృతి

- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి



పెద్దమందడి, మే 7 ప్రభాతవార్త : సోమవారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన ఆకాల వర్షానికి పడిన పిడుగుపాటుకు అల్వాల గ్రామంలోని టంకరి రమేష్ కు చెందిన 20 గొర్రెలు,బుడ్డన్నకు చెందిన 35 గొర్రెలు మృత్యువాతకు గురయ్యాయి.విషయం తెలుసుకున్న పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి,మండల నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పరామర్శించారు.గ్రామానికి చెందిన రమేష్,బుడ్డన్నలు వారి గొర్రెల మందను ఒకే చోట ఆపారు. ఈ క్రమంలో రాత్రి పడ్డ పిడుగుపాటుకు దాదాపు ఆరున్నర లక్షల విలువ గల 55 గొర్రెలు మృతి చెందాయని వారు బాధితుల ద్వారా తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు చనిపోయిన కుటుంబాలకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం తరుపున రావలసిన సహాయ సహకారాలు అందజేసేందుకు కృషి చేస్తామని ఆయన బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి,జగత్ పల్లి గట్టు యాదవ్,మంగంపల్లి వెంకట్రామ్ రెడ్డి,అల్వాల,చంద్రశేఖర్ రెడ్డి,బాల్ రెడ్డి,కే వెంకటేశ్వర్ రెడ్డి,చిన్న మందడి ఉప సర్పంచ్ డి శ్రీనివాసులు,రాఘవేంద్ర శెట్టి,మంగంపల్లి,హనుమంతు నాయక్,సుదర్శన్,జి వెంకటరామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి,ఎం చంద్రశేఖర్ రెడ్డి,కే వెంకటరెడ్డి,మైబూస్ ,రామకృష్ణారెడ్డి,గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో ఇబ్బందులు రానీయొద్దు

**జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్**


**ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం తనిఖీ**




ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 07 ప్రభాతవార్త : ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చి ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్‌డెస్క్‌లో ఏర్పాటు చేసిన సిస్టం లేదా ల్యాప్‌టాప్ ఆధారంగా ఎపిక్‌ను పరిశీలించి ఓటువేసే గది ఇతర వివరాలను ఓటు వేయడానికి వచ్చిన ఉద్యోగికి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు.

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

**మార్చి,ఏప్రిల్ 2024లో మద్యం లిఫ్టింగ్ వివరాలు**

| | ఏప్రిల్ | మార్చి |
|---|---|---|
| ఐఎంఎల్ | 2,36,843, | 2,07,920 |
| బీర్లు | 4,02,961 | 3,83,333 |
| రూ.కోట్లు | 242.76 | 214.26 |






- డిమాండ్ తగ్గ బీర్ల సప్లై లేదు..
- షాపుల వద్ద నో స్టాక్ బోర్డులు..
- బీర్లు లభించగా మందుబాబుల పరేషాన్
- ఒక్కో షాపునకు 30-40కాటన్ల బీర్లే సరఫరా
- అవీ బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయం
- లైట్ బీర్ రూ.200వరకు అమ్ముతున్న నిర్వాహకులు
- ఏప్రిల్‌లో రూ.242కోట్ల మద్యం తాగేసిన మందుప్రియులు
- ఉమ్మడి జిల్లాలో 4డివిజన్లు.. 230 వైన్ షాపులు

ఓ వైపు ఎండలు మండి పోతున్నాయి. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే జనాలు జంకుతున్నారు. ఎండ వేడిమికి కాస్త ఉపశమనం పొందడానికి మందుబాబులు చల్లని బీర్ల కోసం వైన్ షాపుల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నడూ లేనంతగా బీర్లకు కొరత ఏర్పడింది. అసలే ఎండాకాలం చల్లగా ఓ బీర్ వేద్దామనుకున్న మందుప్రియులకు బీర్లు అందుబాటులో దొరకడం లేదు. వైన్ షాపుల ఎదుట ఖబీర్లు లేవు' అనే బోర్డులను పెడుతుండడంతో నిరాశ చెందుతున్నారు. ఉమ్మడి పాలమూరులోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా బీర్ల కొరత ఏర్పడింది. గత ఏడాదికంటే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం ఉత్పత్తిని కొంత నీటి కొరత కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.

*- మహబూబ్‌నగర్ బ్యూరో, మే 7, ప్రభాతవార్త*

# నో చిల్..



**కొరత వాస్తవమే.**



స్టాక్ పాయింట్ లో బీర్ల కొరత ఉన్నది వాస్తవమే. డిమాండ్‌కు తగ్గ సరఫరా అందడం లేదు. గత ఏడాది కంటే ఈసారి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో మార్చి ఆరంభం నుంచే ఎండ తీవ్రత పెరగడంతో బీర్లకు బాగా డిమాండ్ పెరిగింది. ఓవర్‌నైట్ సిబ్బంది పని చేస్తున్నా సప్లై కొరత ఏర్పడతుంది. మద్యం దుకాణల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ఫిర్యాదు చేయాలి. వెంటనే చర్యలు తీసుకుంటాం.

**- నర్సింహారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్**

**బీర్లు లేవంటూ బోర్డుల ఏర్పాటు..**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగు డివిజన్లలో బీర్ల కొరత ఉన్నది. అంతా బీర్లు లేవు.. అంటూ షాపుల బయట బోర్డులు పెడుతున్నారు. స్టాక్ పాయింట్ నుంచి డిమాండ్ తగ్గ సప్లై లేకపోవడంతో ఒక్కో వైన్ షాపునకు 30,40 కాటన్ల బీర్లకు మించి ఇవ్వడం లేదు. అయితే ఇవీ కాస్త మధ్యాహ్నానికే అయిపోతున్నాయి. దీంతో ఇక చేసేదేమి లేక నో స్టాక్ బోర్డులు పెట్టి చేతుతు దులుపుకుంటున్నారు.

**పెరిగిన అమ్మకాలు..**

ఈ సారి గత ఏడాది కంటే దాదాపు 90శాతం అమ్మకాలు పెరిగినట్లు ఆబ్కారీ అధికారుల లెక్కల ద్వారా తెలుస్తున్నది. గత ఏడాది కంటే వేసవి తీవ్ర ఎక్కువగా ఉండడం, దానికి బీర్ల తయారీకి కొంత నీటి సమస్య కూడా ఉన్న కారణంగా కొరత ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే మ్యానుఫాక్చరింగ్ యూనిట్లలో ఓవర్ నైట్ పని చేసినా డిమాండ్‌కు తగ్గ సరఫరా ఇవ్వలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇదే అదునుగా భావించిన వైన్ షాపు నిర్వాహకులు ముఖ్యంగా బెల్టు షాపుల యజమానులు లైట్ బీరు రూ.200వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా కేఎఫ్ లైట్ బీర్లకు సహజంగానే డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీంతో బెల్టు షాపులకు వాటిని తరలించడం వల్ల గ్రామాల్లో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ మందుబాబుల జేబులను గుల్ల చేస్తున్నారు. ఇదిలా ఉండగా మందుబాబులు మాత్రం తమకు బీర్లు కావాల్సిందే అంటూ వైన్ షాపుల వద్ద ఆందోళన చేస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. బీర్ల కొరతను అరికట్టాలంటూ మందుబాబులు డిమాండ్ చేస్తున్నానరు. తాము కొంటామంటే ఎందుకు సప్లై చేయరంటూ బాహాటంగానే నిర్వాహకులను ప్రశ్నిస్తుండడం గమనార్హం.

**ఎక్సైజ్ శాఖలో మాముళ్ల పర్వం..**

ఇదిలా ఉండగా ఎక్సైజ్ శాఖలో మాముళ్ల పర్వం కొనసాగుతున్నది. అన్ని నిబంధనలు ఉన్నా..లేకున్నా ఒక్కో వైన్ షాపు నుంచి నెల నెలా రూ.20వేల వరకు వసూలు చేయడం మాములే. అయితే మండలాల్లో సిండికేట్ అయి ఎమ్మార్పీ ధర కంటే అధికంగా -మిగతా3లో..

# ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేష్ జైవన్షి, జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



పోలింగ్ తీరును పరిశీలిస్తున్న రుచేష్ జైవన్షి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 07 ప్రభాతవార్త: మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పరుచుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరు తెన్నులను నిశితంగా పరిశీలించగలుగుతారని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేష్ జైవన్షి, రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో సాధారణ పరిశీలకులు రుచేష్ జైవన్షి మాట్లాడుతూ మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేదా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగ్గానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైన సాంకేతిక లోపాల వల్ల ఈవీఎంలు పనిచేయకపోతే వాటి స్థానంలో వేరే ఈవీఎంలను ఎలా అమరుస్తున్నారన్నది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, టెండర్, చాలెంజ్ ఓటింగ్‌లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరు తెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదన్నారు. 18 అంశాలకు సంబంధించిన నివేధికను ఎప్పటికప్పుడు జనరల్ అబ్జర్వర్‌కు నేరుగా పంపాలని సూచించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ఎలా సాగుతున్నదని గమనించడమే మైక్రో అబ్జర్వర్ల పాత్ర అని అన్నారు. జిల్లాలో రిజర్వు సిబ్బందితో కలుపుకొని 385 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇస్తున్నామని, అర్థం చేసుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన నిశితంగా పరిశీలించాలని, ఏదేని సంఘటన జరిగితే మీ నివేదికలు కీలకమన్నారు. కాబట్టి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడ జోక్యం చేసుకోరాదన్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. సాయంత్రం 6గంటల లోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు మిగిలి ఉంటే వారిని వరుసక్రమంలో నిలబెట్టి చివరి ఓటర్ వరకు ఓటు నమోదయ్యేలా చూడాలన్నారు. 17-ఏ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తయ్యేంత వరకు నిర్వహించే ప్రక్రియపై నివేధికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగితే జనరల్ అబ్జర్వర్‌కు సమాచారమివ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అర్థం చేసుకొని సమర్ధవంతంగా విధులు నిర్వ ర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. జిల్లా ఎన్నికల ట్రైనింగ్ అధికారి గోపాల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మైక్రో అబ్జర్వర్లు తదితరులు ఉన్నారు.



# రైతుల సమస్యలు గాలికి..

- కేసీఆర్ హయాంలో అన్నదాతలకు ఇబ్బందులు రాలే
- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కూడా కొంటలేరు..
- మహబూబ్‌నగర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 7, ప్రభాతవార్త ః కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని, రైతులను గాలికి వేదిలేసిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన ధాన్యం తడిసింది. అధికారులు కొనుగోలుకు ముందుకు రావడం లేదని తెలిసి మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్‌ను సందర్శించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు రైతులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తామని అధికారులు -మిగతా3లో..

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- తడిసిన ధాన్యాన్ని ఎంఎస్పీతో కొంటాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- మార్కెట్ యార్డులో ధాన్యం పరిశీలన

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 07 ప్రభాతవార్త : దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మార్కెట్‌కు తెచ్చిన వరిధాన్యం కొందరిది తడవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డును మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి సందర్శించారు. తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో పాటు అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు ధాన్యంపై తార్పాల్ కప్పినప్పటికి ఆరుబయట ఆరబోసిన కొద్దిపాటి ధాన్యాన్ని కూడా అదే మినిమం సపోర్ట్ ప్రైస్‌తోనా కొనేవిధంగా మార్కెట్ సెక్రెటరీ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుతో మాట్లాడడం జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని మొత్తం కొనాలని కెసిపి సెంటర్ల ద్వారా కూడా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలం అనే అలసత్వం ఉండకూడదని అటు అధికారులు గాని, రైతులు గానీ తగు విధంగా ప్రాథమిక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మార్కెట్‌లో నిత్యం జరుగుతున్న క్రయ విక్రయాల మీద దృష్టి సారిస్తున్నామని, అటు రైతులు, రైస్ మిల్లర్స్ ఎవరూ నష్టపోకుండా తగు విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటివరకు 23 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనడం జరిగిందని, ఇంకా వారం రోజుల సమయంలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనడం జరుగుతుందని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మన మహబూబ్‌నగర్ మార్కెట్ ద్వారా రికార్డు స్థాయిలో -మిగతా3లో..




మార్కెట్లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వినోద్‌కుమార్

## రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం

**కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీ కాంత్ రెడ్డి**

**అమరచింత మే 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైలుల పెట్టుబడి సహాయం రైతు భరోసా నిధులను రైతుల్ల ఖాతాలో జమ చేయడం హర్షనీయమని అమరచింత మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు, లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ఐఎకరాల ఉన్న రైతుకు రైతు భరోసా అమలు చేశారని ఇప్పుడు మళ్లీ ఆరు ఎకరాల నుండి రైతులకు రైతు భరోసా రైతుల ఖాతల్లో ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్లు వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం త్వరలో నష్టపరిహారం రైతులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన రైతులను కోరారు.



## గిరిజనుల సమస్యలను తెలుసుకొన్న కొండ ప్రశాంత్‌రెడ్డి

**గుట్టల్లోని బొల్లోనితాండలో పర్యటన**

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని బొల్లోనితాండలో మంగళవారం బీజేపి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పర్యటించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. గుట్టల్లోనున్న తాండలోకి పార్టీ నాయకులతో కలసి వెళ్ళి ఆయన వారి సమస్యలను అడిగితెలుసుకొన్నారు. కేంద్రంలో బీజేపి అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరించడానికి సాయశక్తుల కృషి చేస్తానన్నారు. దీనికి గాను వచ్చే ఎన్నికల్లో యంపీ అభ్యర్థి డికే అరుణకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన గిరిజనులను కోరారు. కొండ ప్రశాంత్‌రెడ్డి నిర్వహించిన మంచి స్పందన లబించింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు చంటి, రాజు, వీరేశ్, కుమ్మరి శ్రీను, గోపాల్, విశ్వనా థ్‌గౌడ్, ప్రవీణ్, నవీన్, సత్తయ్య, రాజు, అంజిలతో పాటు శక్తికేంద్రం ఇంచార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలశక్తి పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి...

**జిల్లా మహిళా సంక్షేమ అధికారి సుధారాణి...**

**గద్వాల ప్రతినిధి మే 7 ప్రభాతవార్త :** బాలశక్తి పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.సుధారాణి నేడొక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జులై 31 వ తేదీలోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 06 నుంచి 18 ఏళ్ల వయస్సు గల బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ, సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర, సాంకేతిక , ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలలు వేబ్‌సైట్ ద్వారా జుల్లై, 31 వరకు దరఖాస్తు చేసుకోవలన్నారు. ఎంపిక అయిన చిన్నారులకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.



## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం...

**కల్వకుర్తి, మే 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరేష్, పరుశరాములు కుటుంబాలను ఆదుకొని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబాలను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు పరామర్శించి కుటుంబాలకు తక్షణ సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉండటమే కాకుండా వారి పిల్లల విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ ఎమ్మెల్యే తీసుకుంటారని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించారు. అదే విధంగా మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఇందిర శోభన్, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, జిల్లెల్ల రాములు, సంజీవ్‌కుమార్, సంతుయాదవ్ తదితరులు ఉన్నారు.



## నా రాజీనామాను విరమించుకుంటున్నా

**బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా : మహిపాల్‌రెడ్డి**

**మక్తల్,మే 07 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో సమావేశం ఏర్పరచి తన రాజీనామాను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వలన నాలుగు రోజుల క్రితం నేను రాజీనామా పత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాను. కాని నా మనస్పూర్తిగా రామ్మోహన్‌రెడ్డి, అధిష్టానం ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీలో రామ్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేస్తానని నిర్ణయించుకున్నానని ఈ సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, మాగనూరు మండల అధ్యక్షులు కె. ఎల్లారెడ్డి, చంద్రశేఖర్, ప్రతాపరెడ్డి, అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ సీనియర్ నాయకులు: అబ్దుల్ గఫార్

**వనపర్తి ప్రతినిధి మే 7 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన మైనార్టీ నాయకుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ గఫార్ తెలంగాణ ఉద్యమకారుడు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, సతీష్ కుమార్ ఆద్వర్యంలో కాంగ్రెస్ చేరిన మైనార్టీ నాయకులు అబ్దుల్ గఫార్, ఖదీర్, షఫీ, ఖజా, ఇమ్రాన్ రఫీక్, వారిని కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మైనార్టీ అబ్జర్వర్ ఎండి రహీం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు లతీఫ్, అస్లం, జహంగీర్, మన్సూర్, ఖాజా బాబా, పాషా, బషీర్, వసీం, ఇమ్రాన్, నబిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**అమరచింత మే 7 ప్రభాతవార్త :** భరత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ , శివకుమార్ ప్రజలను కోరారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ప్రత్యేక పోలీస్ బెటాలియన్ పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తా, శ్రీకృష్ణ నగర్, భగత్ సింగ్ నగర్, జీఎస్ నగర్ బస్టాండ్ మెయిన్ రోడ్డుపై పోలీసులు కవాత్ నిర్వహించారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిజాయితిగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించామని ఆయన తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై, సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించు కోవాలి...

**గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**గద్వాల ప్రతినిధి మే 7 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గనికి సంబంధించి పోస్టర్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ పెటిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.

ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టర్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టర్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమసంఖ్య, పార్ట్ నంబర్‌ను చెక్‌చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు ఇట్టి అవకాశాన్ని బుధవారం సద్వినియోగం చేసుకోని పోస్టర్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ జ్యోతి తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## ఉపాధి చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి..

**ఆత్మకూరు మే 7 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తక్షణమే వ్యవసాయ విధానానికి అనుసంధానం చేయాలని ప్రగతశీల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి ప్రసాద్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన ఆత్మకూరు మండలంలోని వద్దకు వెళ్లి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నాయని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందకు కూలీలు నిరంతర పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన కోరారు గత మార్చి ప్రారంభం నుండి ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్నప్పటికి కూలీలకు కేవలం 150 రూపాయలకు మించి ప్రభుత్వం చెల్లించడం లేదని అలా కాకుండా కనీస వేతనం 600 రూపాయలు చెల్లించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు వనపర్తి జిల్లాలో జరుగుతున్న ఉపాధి కూలీల స్థావరాలు వద్ద కనీస సౌకర్యాలు కరువయ్యాయని ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో మంచినీటి సదుపాయం కూడా కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీల తక్షణ అవసరాలు తీర్చేందుకు చర్యలు చేపట్టాలని అదేవిధంగా పనులు కొనసాగిస్తున్న కూలీలకు కట్టలు పారలు, ప్రభుత్వమే సరఫరా చేసి పనులు నిర్వహించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు తో పాటుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



తిప్పడం పల్లి గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న పి ప్రసాద్

## రాజోలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం రాజోలి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్‌రావుల అధ్వర్యంతో రాజోలి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటిని ఎన్నుకొన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా పి.రామాంజనేయులు, ప్రధానకార్యదర్శిగా టి.రాజు, కోశాదికారిగా పి.నరేష్, గౌరవఅధ్యక్షులుగా పి.రాజు, టి.బురాన్, వి.నాగిరెడ్డిలను ఎన్నుకొన్నారు. అలాగే సలహాదారులుగా కావలి భీమరాజు, పోలన్న, వెంకటేశ్, వి.తిరుపతిరెడ్డి, చిన్న అంజనేయు లు, ఓబిసి అధ్యక్షుడిగా గొల్ల అంజనేయులు, ఉపాధ్యక్షుడుగా పొతర్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా అంజనేయులు, కార్యదర్శిగా చంద్రయ్య, కోశాధికారిగా లింగేశ్, సంయుక్త కార్యదర్శిగా టి.అంజనేయులు, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడిగా టి.వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా మహేందర్, సోష ల్ మీడియా కన్వీనర్‌గా కే.సాయికుమార్‌లను ఎన్నుకొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్‌రావులు మాట్లాడుతూ పార్టీ పటిష్ఠతకు అందరు సమిష్ఠిగా పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్వర్యంలో రాఘవేందర్‌రెడ్డి, కిషన్‌రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి అధ్యక్షుడు అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, జయన్న, నాగరాజు, నరేశ్, మహేశ్, రవీందర్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులతో మండల నాయకులు

## బిజెపి బందీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**కొత్తకోట మే 7 ప్రభాతవార్త :** బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలో ఓటుతో బిజెపిని ఓడిద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేయాలని కార్మికులకు కోరారు. రాష్ట్ర హక్కులను అధికారులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నదని జీఎస్టీ పేరుతో వనరులన్ని గుప్పెట్లో పెట్టుకున్నదని తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేసిందని మూడు రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేసేందుకు విఫల ప్రయత్నం చేసిందని చెప్పారు. విద్యా వైద్యం వ్యవసాయ రంగాలను కార్పోటీకరించేందకు వేగంగా ప్రయత్నం చేసింది విద్యుత్ చట్టం సవరణల ద్వారా సాధారణ ప్రజల మీద భారాలు మోపుతుందని ఈ డి ఐ టి సి.బి.ఐ తదితర స్వతంత్ర వ్యవస్థలను ప్రధాని గుప్పెట్లో పెట్టుకున్నారని తమకు లొంగని వారి పైన దాడులు చేసేందుకు బ్లాక్ మోయినింగ్ సాధనలుగా వాడుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్, వివిధ కార్మిక సంఘాల నాయకులు నెల్లూరు కురుమన్న, గొల్ల కురుమన్న, నరసింహ, లక్ష్మీనారాయణ, లక్ష్మీ పంతులు, వెంకటేష్, పెంటన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## రామన్నపల్లితండా మాజీ సర్పంచ్ చక్రవర్తి కాంగ్రెస్‌లో చేరిక

**కోయిల్‌కొండ, మే 07 ప్రభాతవార్త :** నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డి రామన్నపల్లి తండాకు చెందిన మాజీ సర్పంచ్ చక్రవర్తి మంగళవారం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ చక్రవర్తికి కుంభం శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో ఖాజీపూర్ గ్రామంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా సమర్పించి కుంభం శివకుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవిందర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండారెడ్డి, నారాయణపేట సోషల్ మీడియా కన్వీనర్ ఎం. రామస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ చక్రవర్తి

## టిఆర్ఎస్ పార్టీకి 15 మంది నాయకులు రాజీనామా..

**అమరచింత మే 7 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మీ సంక్షేమ పథకాలు పదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు గుర్తించకపోవడం వల్ల మనస్థాపం చెంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు టిఆర్ఎస్ అమరచింత టౌన్ ఉపాధ్యక్షులు మహిపాల్ ,దీని కుమార్ ,కమలాకర్ గౌడ్, కే పి గోపి వీరితో పాటు 15 మంది టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో నాయకులు గతంలో సంక్షేమ పథకాలను డబ్బులు తీసుకుమని మంజూరు చేశారని మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి అనేకసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు పట్టించుకోలేదని వారు టిఆర్ఎస్ పార్టీలో నలుగురు కు మాత్రమే ప్రాధన్యత ఉంటుందని ఆ నలుగురు వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని వారు తెలిపారు .రెండు రోజులలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు.

## జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉండేనా..

**ఇటిక్యాల,మే 07 ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించనున్నారా లేదా అనేది ఇప్పటివరకు కార్యదర్శులకు ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తుంది. మే 13 జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరగనుండగా ఇతర శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించారు. కానీ పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటివరకు వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసే సమాచారం జిల్లా ఎన్నికల అధికారుల నుండి అందలేదని తెలుస్తుంది. గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చాలా చోట్ల బిఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు మే 13 జరిగే ఎన్నికల ప్రక్రియను ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల సమన్వయం వారికి భోజన ఇతర వసతుల సదుపాయాలు కూడా కార్యదర్శులే చూసుకోవాల్సి ఉంటుంది. అలాంటి పంచాయతీ కార్యదర్శులకు పోస్టల్ ద్వారా ఓటువేసే పరిస్థితులు జిల్లా ఎన్నికల అధికారులు కల్పించలేకపోతే ఎన్నిక జరిగే రోజువారి గ్రామాలకు వెళ్లి ఓటువేసే పరిస్థితులు కూడా ఉండవు. చాలామంది కార్యదర్శులు సొంత గ్రామాల నుండి పనిచేసే చోట గ్రామ పంచాయతీలకు 50 నుండి 100 కి.మీ. దూరం చాలామంది పంచాయతీ కార్యదర్శులు పని చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలని ప్రచారం చేస్తున్న జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసే పరిస్థితి కల్పించలేకపోతే చాలా మంది ఓటువేసే పరిస్థితి ఉండకవపోవచ్చు.

## రూ.2401 ధర పలికిన సోన

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు మంగళవారం రైతులు 558 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2401 ధర పలికింది. అతి తక్కువగా రూ.1900 ధర పలికింది. 10 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి కింటాల్‌కు అత్యధకంగా రూ.5469 ధర పలికింది. అతితక్కువగా రూ.5431 ధర పలికింది. 135 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2400 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఆంజనేయస్వామికి బీఆర్ఎస్ నాయకుల పూజలు



**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** దేవరకద్రలోని కురుమవాడలో మంగళవారం ఆంజనేయస్వామికి బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి విజయం సాదించాలని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనతరం కురుమవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, నాయకులు రాందాసు, కాటం రంజిత్, పాష, యాదయ్య, పురేందర్, అంబేద్కర్, భార్గవ్, సతీష్, ప్రతాపులు, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్, రాము, శాలి అంజనేయులు, భీమయ్య పాల్గొన్నారు.

## వాల్మీకి గుడి కోసం విరాళం...

**గ్రామ వాల్మీకులకు చెక్కును అందజేసిన ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి...**



**ఇటిక్యాల మే 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి మంగళవారం గద్వాల మండలం బసల్ చెరువు గ్రామంలో వాల్మీకి గుడి నిర్మాణానికి గాను ఆ గ్రామ వాల్మీకుల విన్నపం మేరకు వారికి కొండేరు లోని ఆయన నివాసంలో 10 వేల 16 రూపాయలను విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో జాకీర్, బిసన్న, కే.ఎర్రన్న, కే.లక్ష్మన్న, హనుమంతు, పెద్ద బుచ్చన్న , శాలన్న, నాగన్న, బండ్లన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజోలిలో పోలీసు కవాతు



**అలంపూర్ మే 7 ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా మండల కేంద్రంలో స్థానిక ఎస్సై జగదీశ్ ఆధ్వర్యంలో ఐటిబిపి కేంద్ర బలగాలు మంగళవారం రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితిని కల్పించడంలో భాగంగా ఈకవాతు నిర్వహించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వీడిన నేతలకు భవిష్యత్తు ఉండదు



**కోయిల్‌కొండ,మే 07 ప్రభాతవార్త :** పార్టీ వీడిన నేతలు భవిష్యత్తులో రాజకీయాలలో రాణించలేరని కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో ఉండి తమ అవసరాలను తీర్చుకొని నేడు ఇతర పార్టీలలోకి వెళ్లడం సమంజసం కాదన్నారు. టిఆర్ఎస్ పార్టీ పాలమూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన మన్నె శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అనంతరం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు చల్లని నీటిని, మజ్జిగ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవులు, పెంటన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మే, 8వ 5 గంటల లోపు ఓటు వేయాలి**

**ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి యం.నగేష్**



**వనపర్తి ప్రతినిధి మే 7 ప్రభాతవార్త :** ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు మే,8న తేదీన సాయంత్రం 5 గంటల లోపు ఐ.డి.ఒ.సి లోని ఫేసిలీటేశన్ సెంటర్ లో ఓటు వేయాలని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి యం.నగేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విదులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు ఇదివరకు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసేకున్న వారు రేపు సాయంత్రంలోగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తప్ప పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి వీలు లేదని అందువల్ల ద్వారా తప్ప పోలింగ్ కేంద్రంలో ఓటు వేసుకోవడానికి వీలు లేదని అందువల్ల బుధవారం సాయంత్రం లోగా తమ ఓటును తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఫేసిలిటేశన్ సెంటర్‌లో వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకు సంబంధిత ఉద్యోగికి ఒక రోజు ప్రత్యేక సెలవు సైతం ఇవ్వడం జరిగిందన్నారు.

## అరుణమ్మ వెంటే మేమంతా..

**కౌన్సిలర్ కిశోర్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన 100 మంది వీరన్నపేట వాసులు**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 07 ప్రభాతవార్త :** పాలమూరులో బిజెపి అంతకంతకూ బలపడుతోంది. ఎంపి అభ్యర్థి అరుణమ్మకు మద్దతుగా చేరికలు జోరందుకున్నాయి. తాజాగా మహబూబ్‌నగర్ వీరన్నపేటలోని డబుల్ బెడ్‌రూం కాలనీవాసులు మద్దతు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కౌన్సిలర్ కిశోర్ ఆధ్వర్యంలో సుమారు 100మంది బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువా కప్పిపార్టీలోకి సాదరంగా స్వాగతించారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అరుణమ్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన వారిలో కె. రఘునందన్, నరేష్, రాజు, కురుమయ్య, రమేష్, నరేష్, వెంకటయ్య, చారీ, మహేష్, సుదర్శన్, పండు, పవన్, ఉమేష్, చింటు, శశాంక్, బాలచందర్ నాయక్‌తోపాటు మరో 90మంది ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే యెన్నం

## కాంగ్రెస్ పక్షానే ప్రజలు:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 07 ప్రభాతవార్త :** ప్రజలు మన పక్షాన ఉన్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 16వవార్డుకు చెందిన నాగిరెడ్డి, మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం దివిటిపల్లి జె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని పనిచేసే వారికి పదవులు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. రానున్న పార్లమెంట ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఎంతో ముఖ్యమని వంశీచంద్‌రెడ్డి గెలుపు పాలమూరు అభివృద్ధికి బాటలు వేసినవాళ్లమవుతామని చెప్పారు. కార్యక్రమంలో జె. చంద్రశేఖర్, నాగిరెడ్డి, దేవేందర్, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ వేమాబాలు, తులసిరాం నాయక్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం క్రయ విక్రయాలు జరిగినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతుబంధు, డబ్బులు గత మూడు నాలుగు రోజుల నుండి పడ్డాయని, రైతు రుణమాఫీ పంద్రాగస్టులోగా చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి పాల్గొన్నారు



మార్కెట్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, ఛైర్మన్ ఆనంద్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్

## నో చిల్డ్..

( మొదటి పేజీ తరువాయి భాగం..)

అమ్మితే ఒక్కో మద్యం దుకాణం నుంచి రూ.60వేలకు వసూలు చేయడం గమనార్హం. అయితే ఎమ్మార్పీ అమ్మినా ఎందుకు మాముళ్లు చెల్లించాలంటే నిబంధనల పేరుతో ఎక్కడ ఇబ్బంది పెడుతారో అని భయపడి ప్రతి నెలా ముట్టజెప్పడం ఆనవాయితీ. ఇదంతా ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధాకారులకు, ఈఎస్, డీసీకి తెలియదా అంటే..అన్నీ తెలిసే మాముళ్ల పర్వం కొనసాగుతున్నది. ఎవరి లెక్క వారికి ముట్టజెబుతారు. ఎక్సైజ్ శాఖకు ఒక్కో షాపు నుంచి స్టేషన్, సర్కిల్ వారీగా మాముళ్లు అందుతున్నట్లు సమాచారం.

ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తుండడంతో పల్లెలు మద్యం మత్తులో తూగుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఆశ్చర్చ పోవడానికి వీలులేదు. కొన్ని రకాల బ్రాండ్లు మద్యం దుకాణల్లో విక్రయించరు. కానీ బెల్టు షాపుల్లో మాత్రం సదరు బ్రాండ్లు అందుబాటులో ఉంటాయి. అయితే వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రణాళిక ప్రకారమే అధిక సేల్స్ ఉన్న కొన్ని రకాల బ్రాండ్లు కేవలం బెల్టు దుకాణాల్లో మాత్రమే దొరుకుతాయి. అలా కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ అయి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరులో నాలుగు డివిజన్లు ఉండగా మొత్తం 230 వైన్స్‌షాపులు ఉన్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట కలిపి 90, నాగర్‌కర్నూల్‌లో 67, వనపర్తిలో 37, జోగుళాంబ గద్వాలలో 36 వైన్ షాపులు ఉన్నాయి.

# అభివృద్ధే ఆకాంక్షగా కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**- బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులతో పాటు పలువురు చేరిక... - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి..**

**ఊర్కొండ, మే 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామీగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధిని అకాంక్షించి రాష్ట్రంలోనే పలు పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి అడుగులో అడుగై తమ గ్రామాలను అభివృద్ధి పర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జన నేత జనంపల్లి అనిరుద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఊర్కొండ మండలం మాధారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ హుసేన్‌తో పాటు పలువురు నాయకులు, ఊర్కొండపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో జననేత జనంపల్లి అనిరుద్‌రెడ్డి సమక్షంలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్‌పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేస్తే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రోత్సాహంతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, బీజేపీ పాలనలో దేశం అతాలకుతలమవుతుందని, బీఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబ కబంద హస్తాల్లో బంధించి అందిన కాడికి దోచుకొని రాష్ట్ర ఖజానాను కల్వకుంట్ల ఖాజానగా మార్చుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారు బాలగౌడ్, రాజేశ్వర్‌జీ, గోపాల్, శ్రీశైలం, కృష్ణ, కుమార్, వేముల హుస్సేన్, జంగిటి ఆంజనేయులు, మొండేళ్ల ఆంజనేయులు, ఎడ్ల మల్లేష్, పోలే ఆంజనేయులు, ఎడ్ల ప్రశాంత్, కొండేటి భాస్కర్, మస్న పెద్ద జంగయ్య, కొండ అశోక్, మొండేళ్ల శ్రీశైలం తదితరులు చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, ఆలయ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మొండేళ్ల అశోక్, నాయకులు మొండేళ్ల రాజేష్, రాజు, సూరిగౌడ్, మల్లిఖార్జున్, ఖాజా, కిష్టయ్య, అర్జున్ తదితరులు ఉన్నారు.





కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి

# ఓ వైపు చేరికలు.. మరో వైపు జోరు ప్రచారాలు..!!

**- మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు..అభ్యర్థుల్లో మొదలైన గుబులు..**
**- చేరికలతో సంతృప్తి చెందుతున్న పార్టీలు కొన్నైతే..మనోనిబ్బరంతో దూసుకెళ్తున్న పార్టీలు మరికొన్ని..**
**- అంతుచిక్కని ఓటర్ల నాడులు.. అయోమయంలో పార్టీల అభ్యర్థులు..**

**భూత్పూర్,మే 7,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అభ్యర్థుల్లో గుబులు మొదలైంది.ఓ వైపు ఇతర పార్టీల నేతలు,కార్యకర్తల చేరికలతో అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు,నేతలు తబ్బిబ్బవుతూ ఎన్నికల ప్రచారాల్ని మరింత ఉధృతం చేస్తున్నారు.ఎన్నికలు మరో నాలుగు రోజుల్లో జరగనున్న నేపథ్యంలో ఆయా పార్టీల్లో చేరికల జాతర వేగవంతమైంది.దీంతో ఎవరెప్పుడు ఆయా పార్టీల్లో ఉంటారో..? ఏ క్షణం ఇతర పార్టీల్లో దూకుతారో అంతుపట్టకుండా ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.కాంగ్రేసేతర పార్టీల్లో ఉంటూ రాత్రికే రాత్రే పార్టీ మారాలని నిర్ణయం తీసుకుంటూ మరుసటి రోజు పార్టీ మారుతున్నామనే ప్రకటనలు ఈ పక్షంలో రోజుల్లో ఆయా మండలాల్లో మనం తరచూ వింటున్నాం. కీలకమైన పదవుల్లో ఉంటున్న చైర్మన్లు మొదలు కింది స్థాయి నాయకులు తెల్లారే సరికి కండువాలు మార్చుతుండడం ఆయా పార్టీల అగ్రనేతలకు ఆందోళన కల్గిస్తున్నాయని చెప్పకతప్పదు.పార్టీని విడిచి పోయినవాళ్లు పోతే ఉన్నవాళ్లు మనోళ్లనుకుని మనోనిబ్బరంతో మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నవారు ఇంకొందరని చెప్పాలి.ఒకపార్టీలో ఉంటూ,పదవులు అనుభవిస్తూ ఇతర పార్టీల నేతలు,ప్రజాప్రతినిధులు పిలవకుండానే ఆయా పార్టీలో చేరుతున్న నాయకులు,కార్యకర్తల్ని చూసి తమకు ఈ ఎన్నికల్లో తిరుగులేని విజయం ఖాయమని భావించి సంతృప్తి చెందుతున్నవారు నాలుగు రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ మద్దతు దార్లు,ఇతర పార్టీల చేరికలు తమకే మేరకు విజయం చేకూరుస్తాయన్న ఆలోచనలో ఉన్నారన్నది అక్షరసత్యం.ఇక దేవరకద్ర నియోజకవరం విషయానికొస్తే ఈ నియోజక వర్గంలో ముక్కోణపు పోటీ గట్టిగా ఉంది.అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి సిడబ్లూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి,బీఆర్ఎస్ నుంచి తాజా మాజీ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నుంచి మాజీ మంత్రి డీకే అరుణ ప్రధానంగా పోటీ పడుతున్నారు.అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి గెలుపుకోసం డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ తమ పార్టీ అభ్యర్థి గెలుపును భుజాన వేసుకుని నియోజకవర్గంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.మండలాలు,మున్సిపాలిటీ కేంద్రాలలో వందల సంఖ్యలో తమ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్,బీజేపీలకు చెందిన నాయకులు,కార్యకర్తలకు కాంగ్రెస్ కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానిస్తూ కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటుంటే,ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పోయినోళ్లు పోగా పార్టీనంటిపెట్టుకుని ఉన్నోళ్ళకు మనోధైర్యాన్ని కల్గిస్తూ మొక్కవోని ధైర్యంతో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్ లక్ష్మారెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారానికి ముందుకు సాగుతున్నారని పలువురు భావిస్తున్నారు.ఇప్పటికే నియోజకవర్గంలో పలు మండలాల్లో కీలక పదవుల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.బీఆర్ఎస్‌లో కీలకమైన పదవుల్లో ఉన్న భూత్పూర్ మండల పరిషత్ చైర్మన్ (ఎంపిపి) కదిరే శేఖర్‌రెడ్డి వారం రోజుల క్రితం ఎమ్మెల్యే జీఎంఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రెండ్రోజుల క్రితం భూత్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కెంద్యాల శ్రీనివాస్(కేడీఆర్) తన అనుయాయులు దాదాపు 500మందితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.నెల రోజుల క్రితం బీఆర్ఎస్‌లో ఉన్న కీలక ఎస్సీ సెల్ నేత,జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరింగ్ నర్సింహులు తన అనుయాయులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఇదే కోవలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్శితులై భూత్పూర్‌లో పాటు దేవరకద్ర,సీసీకుంట,కొత్తకోట మండలాల నుంచి వందల సంఖ్యలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రతీ మీటింగ్‌లో చెబుతూ వస్తున్నారు. ఇక బీజేపీ విషయాని కొస్తే కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,ప్రధాని మోడీ చేపట్టిన అయోధ్యలో రామమందిర నిర్మాణం వంటి బృహత్తర కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని బీజేపీ ఎంపి అభ్యర్థి డీకే అరుణమ్మ ఎన్నికల ప్రచారంలో పేర్కొంటున్నారు.ఏదేమైనా మరో నాలుగు రోజుల్లో జరిగే ఎంపి ఎన్నికల్లో ఎవరెవరికి మద్దతునిస్తారో..ఎవరెవరిని బలపరుస్తారో..ఎవరెవరికి ఓటు వేసి గెలిపిస్తారోనన్న అనుమానాలు,భయాందోళనలు ప్రతి పార్టీ,ప్రతి అభ్యర్థిలోనూ నెలకొన్నాయని చెప్పకతప్పదని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు..

# పార్లమెంట్ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి..

**ఉదయం 7 గం.లకే పోలింగ్‌ను ప్రారంభించాలి**
**ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల శిక్షణ సమావేశంలో ఆర్డీఓ రామచందర్**

**ఇటిక్యాల,మే 07 ప్రభాతవార్త :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలకు కేటాయించే పిఓ, ఎపిఓ, ఓపిఓలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని రెండు గంటల ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్‌ను ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు కొనసాగించాలని పోలింగ్ జరిగే సమయంలో వివి ప్యాట్లు, ఈవిఎంలలో సమస్యలు తలెత్తితే వెంటనే సెక్టోరియల్ అధికారికి సమాచారం అందజేయాలని ఆర్డీఓ రామచందర్ సూచించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పిఓ, ఏపిఓ, ఓపిఓలకు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఏకశిలా పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం చివరిరోజుశిక్షణలో పిఓ,ఎపిఓ,ఓపిఓలను ఉద్దేశించి మాట్లాడుతూ పోలింగ్‌కు రెండుగంటల ముందు ఏజెంట్లసమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించాలని అనంతరం ఉదయం 7 గం.లకు పోలింగ్ ను ప్రారంభించాలని పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పని చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు దూరంగా ఉండాలని వివరించారు. పోలింగ్ కేంద్రంలో ఫోన్ మాట్లాడరాదని కేంద్రానికి 100 మీటర్ల దూరంలో రాజకీయపార్టీల ప్రతినిదులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. చంటి పిల్లలు ఉన్న మహిళలు, వికలాంగులు, వృద్ధులకు ఓటు వేసేందుకు ప్రాధాన్యత కల్పించాలని క్యూలైన్ పద్ధతి పాటించేలా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని అధికారులకు అందించాలని టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓట్లపై జాగ్రత్తలు పాటించాలని అలాగే కంటి చూపులేని ఓటరుకు ఒక సహాయకుడిని అనుమతించాలని అధికారులకు సూచించారు. ఓటింగ్‌కు ముందు రోజు గ్రామాకు కేటాయించే అధికారులందరు కలిసి ఒకే వాహనంలో తరలి వెళ్లాలని ఎన్నికలు పూర్తయిన తర్వాత 17 సిపిఓ డైరీ నిబంధనల ప్రకారం అన్ని సరిచూసుకొని అప్పగించాలన్నారు. ఎన్నికల అధికారుల శిక్షణలో అలంపూర్ నియోజకవర్గం తహసిల్దార్ మంజుల, ఎన్నికల డిప్యూటి తహసిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఇటిక్యాల తహసిల్దార్ నరెందర్, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ ధరణిషా, వడ్డేపల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్‌జోషి, ఎంపిడిఓ మహ్మద్ హజర్ మోహియుద్దిన్, ఆయా మండలాల తహసిల్దార్లు, సెక్టోరియల్ అధికారులు, పిఓ, ఏపిఓ, ఓపిఓలు పాల్గొన్నారు.



ఎన్నికల అధికారుల శిక్షణలో మాట్లాడుతున్న ఆర్డీఓ




ఎన్నికల శిక్షణలో పాల్గొన్న పిఓ, ఎపిఓ, ఓపిఓలు

# రైతుల సమస్యలు గాలికి..

మొదటి పేజీ తరువాయి భాగం..

హామీ ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మన్నె మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ , పంట బోనస్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందని , రైతులకు కరెంట్, సాగునీరు, ధాన్యం కొనుగోలు చేసి గిట్టు బాటు ధర కల్పించి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు కరెంట్, నకిలీ విత్తనాలు లేకుండా చేశామని, పిండి సంచులను సకాలంలో అందించామని, పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి పంట పొలాల వద్దే ధాన్యం కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని చెప్పారు. మరి నేడు కరెంట్ కోతలు, నీతి కొరతతో పంటలు ఎండిపోయి చేతికి వచిచన కొంచెం పంట అయినా అమ్ముకుందామని మార్కెట్‌కు తీసుకొస్తే కొనుగోలు చేసే పరిస్థితి లేదని ఆరోపించారు. మార్కెట్‌కు తీసుకొచ్చిన వడ్లు 9రోజులైనా కొనుగోలు చేయడంలేదని, వర్షానికి ధాన్యం తడిసిపోయిందని, ప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల పంట కొనడంతోపాటు బోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పంట కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ గౌడ్, కేసీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో తడిసిన ధాన్యం



బాధిత రైతులతో మాట్లాడుతున్న ఎంపీ మన్నె, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## లెక్చరర్ వెంకటయ్యయాదవ్‌కు శేఖర్ ముదిరాజ్ ఆర్థిక సాయం..



వెంకటయ్యయాదవ్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 07 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన లెక్చరర్ వెంకటయ్యయాదవ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ లెక్చరర్ వెంకటయ్యయాదవ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్చరర్ వెంకటయ్యయాదవ్ త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హన్మంతునాయక్, నాయకులు రాజునాయక్, నాగయ్య, శ్రీను ముదిరాజ్, హన్మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు



ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్లు రవినాయక్, కోయ శ్రీహర్ష

## స్ట్రాంగ్ రూమ్ భద్రత ఏర్పాట్లు పరిశీలన

**కలెక్టర్ రవినాయక్, కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మక్తల్,మే 07 ప్రభాతవార్త : ఈవిఎం స్ట్రాంగ్ రూములో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని మక్తల్ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి తనిఖీ చేశారు. అలాగే కృష్ణా చెక్‌పోస్టులను తనిఖీ చేసి అధికారులను అప్రమత్తం చేశారు. అనంతరం నారాయణపేట స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలసి తనిఖీ చేసి అన్నిఏర్పాట్లను అధికారులతో మాట్లాడారు. సమావేశంలో ఆర్డీఓ మధుమోహన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

## అన్నదాతల ఆంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్

**రైతు భరోసాతో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

బిజినపల్లి,మే 07 ప్రభాతవార్త : రైతు భరోసాతో అన్నదాతల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ చౌస్తాలో మంగళవారం రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సుహాసన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి పాటుపడుతుంది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని అన్నదాతల అకౌంట్లలో రెండు విడత డబ్బు జమచేసి రైతు భరోసా నింపిందన్నారు. రాష్ట్రంలో 6.65 లక్షల మంది రైతులకు రూ. 2,423 కోట్ల నిధులు అందనున్నాయని చెప్పారు. ఈ యాసంగిలో మొత్తం 68.99 లక్షల మందికి లబ్ది చేకూరనుందని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి నియంత పాలనకు చరమగీతం పాడారని, అక్షింతలు ఇచ్చి చేతులు దులుపుకున్న ప్రభుత్వానికి కాలం చెల్లిందని చెప్పారు. గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుభరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం చేయూత పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దగ్గర అయిందన్నారు. రేవంత్‌రెడ్డి తీసకున్న నిర్ణయాలతో ప్రతిపక్ష పార్టీలకు దిక్కుతోచని స్థితి నెలకొందని కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రభుత్వం రాబోతుందని హామీ ఇచ్చిన ఐదు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు రాబోతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, ఎంపిటిసి శ్రీశైలం, కర్నాటి తిరుపతయ్య, గంగనమోని తిరుపతయ్య, గోవింద్‌నాయక్, భగవంత్‌గౌడ్, కత్తె ఈశ్వర్, ముక్తార్, మొల్గర రాములు, వెంకటేష్‌గౌడ్, అజీజ్, శ్రీనివాస్‌గౌడ్, పిట్టల బుచ్చన్న, వంగ వినీత్‌గౌడ్, పులెందర్, శివయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



రోడ్డుపై బిందెలతో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

## తాగునీటి సమస్యకై రోడ్డెక్కిన గ్రామస్తులు

**స్పందించి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

రాజాపూర్,మే 7 ప్రభాతవార్త : రాజాపూర్ మండల కేంద్రంలోని 3వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యపై మంగళవారం ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఎస్సీ కాలనీలోని మైసమ్మ ఆలయం సమీపంలో ఉన్న భగీరథ నీటి ట్యాంకు నుంచి తమకు నీరు సక్రమంగా రావడం లేదని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. రాజాపూర్ మండల కేంద్రంలో నీటి సమస్యను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిడిఓ మచ్చేందర్, గ్రామ కార్యదర్శి గోపాల్ నాయక్ సమక్షంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ప్రతిభ పాఠశాల సమీపంలో గల మిషన్ భగీరథ ట్యాంకు నుంచి మూడో వార్డుకు పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. నీటి సమస్యకు పరిష్కరించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్‌కు, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి, మండల అధికారులకు ఆ వార్డు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది అధికారులు

## ఈదురుగాలుల దుమారం..

**- పలుచోట్ల విద్యుత్ అంతరాయం..ప్రజల ఇబ్బందులు**

మహబూబ్‌నగర్, మే 7 ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లాలో మంగళవారం రాత్రి పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన చిరు జల్లులు కురిశాయి. పెద్దఎత్తున గాలులు వీయడంతో చెట్లు నేలకు ఒరిగాయి. రోడ్లుకు ఇరువైపులా ఉన్న ప్లెక్సీలు సైతం రోడ్డుకు అడ్డంగా ఒరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు గాలి దుమారం రేగడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సాయంత్రం తర్వాత పలు మండలాల్లో చిరుజల్లులతో కూడిన వర్షపాం నమోదు అయ్యింది. ఈదురుగాలులతోపాటు వర్షం కురియడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చాలా చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో జనాలు నానా ఇబ్బందులు పడ్డారు. చిన్నప్లిలలకు ఉక్కపోతతో అల్లాడిపోయారు. అకాల వర్షంతో పలు మండలాల్లో ధాన్యం తడిసిపోయింది.

# సాయి సంగీతకు ఘన సన్మానం

**జూనియర్ ఏషియా -20లో బంగారు పతకం సాధించడంపై అభినందన**

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 07 ప్రభాతవార్త : పాలమూరు యూనివర్సిటిలో సింథటిక్ ట్రాక్ పూర్తి అవుతున్న తరుణంలో పర్యవేక్షణకు వెళ్లిన తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కోదరుపాక సారంపాణి, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్‌ఇండియా జూనియర్ కోచ్ ద్రోణచార్య అవార్డు నాగపురి రమేష్ వెళ్లి తగు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా దుబాయ్‌లో జరిగిన జూనియర్ ఏషియా 20 బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలలో 4,400 రిలే పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన డి. సాయి సంగీతను పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. లక్ష్మీకాంత్ రాథోడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి డా. రాజేష్‌కుమార్, నిర్వహణ కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ శరత్‌చంద్ర, జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి వంచ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీలో తొమ్మిది కోట్లతో నిర్మిస్తున్న అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న సింథటిక్ ట్రాక్ గూర్చి అహర్నిశలు శ్రమిస్తూ భవిష్యత్తులో మంచి అథ్లెట్లను వెలికితీసే గొప్ప పనిని చేపడుతున్న విసికి తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.



సాయి సంగీతను సన్మానిస్తున్న వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, అధ్యాపక బృందం

## ఆటో బోల్తా : ఒకరి మృతి,మరొకరికి తీవ్రగాయాలు

భూత్పూర్,మే 7,ప్రభాతవార్త : ఆటో బోల్తాపడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా,మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ఎద్దుల నరేష్‌గౌడ్(30) క్యాటరింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. సోమవారం తన సొంత ఆటోలో భోజనాలు తీసుకుని శేర్పల్లి వద్ద సప్లయ్ చేసి తిరుగు ప్రయాణంలో తన సొంతూరు తాటిపర్తికి తిరిగి వస్తుండగా దివిటిపల్లికి సమీపంలో ఆటో బోల్తాపడి నరేష్‌గౌడ్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి పారుపల్లి బాలకృష్ణకు తీవ్రగాయాలు కాగా ఇరువురిని స్థానికులు 108అంబులెన్స్ లో మహబూబ్‌నగర్ జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నరేష్‌గౌడ్ తలకు బలమైన గాయాల కారణంగా నరేష్‌గౌడ్ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. బాలకృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు నరేష్‌గౌడ్ భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాటిపర్తి ఎద్దుల నరేష్‌గౌడ్, బలమైన గాయాలతో బాలకృష్ణ

## పిడుగుపాటుకు కాడెద్దు మృతి

లింగాల, మే 07 ప్రభాతవార్త : పిడుగుపడి కాడెద్దు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బునాద్రి నిరంజన్ తన వ్యవసాయ పొలంలో రోజువారి మాదిరిగానే పొలంలో కట్టేశాడు. మంగళవారం తెల్లవారుజామున ఉ రుములతో కూడిన వర్షం పడడంతో కాడెద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపాడు. ఎద్దు విలువ దాదాపు రూ.70 వేలు ఉంటుందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.



## ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకే కవాతు

రాజాపూర్,మే 07 ప్రభాతవార్త : రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజల్లో విశ్వాసం కల్పించడమే లక్ష్యంగా పోలీసు ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని గ్రామీణ సిఐ నాగార్జున అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎస్సై రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు తిర్మలగిరి, చిన్నరేవల్లి గ్రామాలలో అన్ని వార్డులలో సమస్యాత్మక ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిదని, ఎన్నికు ఏవైనా ప్రజలు తమ ఓటుహక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచిచారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీస్ శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతో పాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీస్‌శాఖ లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐ నాగార్జునతో పాటు ఎస్సై రవి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్,ఐటిబిపి ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

## తిరుపతిరెడ్డికి సన్మానం

**దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం రాజోలి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్‌రావుల అధ్వర్యంతో రాజోలి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటిని ఎన్నుకొన్నారు.పార్టీ ఉపాధ్యక్షుడిగా పి.రామాంజనేయులు,ప్రధానకార్యదర్శిగా టి.రాజు,కోశాదికారిగా పి.నరేశ్,గౌరవఅధ్యక్షులుగా పి.రాజు, టి.బురాన్,వి.నాగిరెడ్డిని ఎన్నుకొన్నారు. అలాగే సలహాదారులుగా కావలి భీమరాజు,పోలన్న,వెంకటేశ్,వి.తిరుపతిరెడ్డి,చిన్న అంజనేయులు, ఓబిసి అధ్యక్షుడిగా గొల్ల అంజనేయులు,ఉపాధ్యక్షుడుగా పొతర్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా అంజనేయులు,కార్యదర్శిగా చంద్రయ్య, కోశాధికారిగా లింగేశ్, సంయుక్త కార్యదర్శిగా టి.అంజనేయులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా టి.వెంకటేశ్,ఉపాధ్యక్షుడిగా మహేందర్,సోష ల్ మీడియా కన్వీనర్‌గా కే.సాయికుమార్‌లను ఎన్నుకొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్‌రావులు మాట్లాడుతూ పార్టీ పటిష్ఠతకు అందరు సమిష్టిగా పాటు పడాలన్నారు.ఈ సందర్బంగా గ్రామ పార్టీ అధ్వర్యంలో రాఘవేందర్‌రెడ్డి,కిషన్‌రావులను ఘనంగా సన్మానించారు.

## దేశాన్ని విముక్తి చేద్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**కొత్తకోట మే 7 ప్రభాతవార్త :** బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలో ఓటుతో బిజెపిని ఓడిద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేయాలని కార్మికులకు కోరారు.రాష్ట్ర హక్కులను అధికారులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నదని జీఎస్టీ పేరుతో వనరులన్ని గుప్పెట్లో పెట్టుకున్నదని తెలిపారు.కార్మిక చట్టాలను రద్దు చేసిందని మూడు రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేసేందుకు విఫల ప్రయత్నం చేసిందని చెప్పారు. విద్యా వైద్యం వ్యవసాయ రంగాలను కార్పోటీకరించేందకు వేగంగా ప్రయత్నం చేసింది విద్యుత్ చట్టం సవరణల ద్వారా సాధారణ ప్రజల మీద భారాలు మోపుతుందని ఈ డి ఐ టి సి.బి.ఐ తదితర స్వతంత్ర వ్యవస్థలను ప్రధాని గుప్పెట్లో పెట్టుకున్నారని తమకు లొంగని వారి పైన దాడులు చేసేందుకు బ్లాక్ మోయినింగ్ సాధనలుగా వాడుకున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్,వివిధ కార్మిక సంఘాల నాయకులు నెల్లూరు కురుమన్న,గొల్ల కురుమన్న,నరసింహ,లక్ష్మీనారాయణ,లక్ష్మీ పంతులు,వెంకటేష్,పెంటన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికల జోరు..

**కోయిల్‌కొండ, మే 07 ప్రభాతవార్త :** నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డి రామన్నపల్లి తండాకు చెందిన మాజీ సర్పంచ్ చక్రవర్తి మంగళవారం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ చక్రవర్తికి కుంభం శివకుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అబద్ధాల హామీలతో కాంగ్రెస్ మోసం

**పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

రాజాపూర్,మే 07 ప్రభాతవార్త : అబద్దాల హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత, అబద్దాల హామీలతో గద్దెనెక్కి వంద రోజులలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు. దేవుళ్లపై ఒట్టేసినంత మాత్రాన ప్రజలు నమ్మరని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలుకుతున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని అసెంబ్లీ ఎన్నికలలో మోసపూరిత హామీలకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చాలా పెద్ద తప్పు చేశామని అలాంటి తప్పు పార్లమెంట్ ఎన్నికలలో చేయబోమని ప్రజలు అంటున్నారని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కరోజు కూడా ఒక్క నిమిషము కరెంటు పోలేదని నేడు కరెంటు లేకపంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత పది సంవత్సరాలు రైతులకు సకాలంలో రైతుబంధు అందిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు లేదు, రైతుబంధు లేదు, ఆసరా పింఛన్లు లేవు. 6 గ్యారంటీలలో ఒకటి కూడా అమలు చేయకుండా రైతులను, ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బస్సుయాత్ర ప్రారంభించడంలో భయపడ్డ కాంగ్రెస్ పార్టీ నేడు రైతుబంధు సాయం రైతుల ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ఈ రైతుబంధు పంటలు వేసేముందు ఇస్తే రైతులకు పెట్టుబడి సాయంగా ఉంటుందని పంటలు పండిన తర్వాత ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని వారు ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని బిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, జడ్పీటిసి మోహన్‌నాయక్, వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి నర్సింలు, మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పిరి బచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# దేవరకద్రలో బిసిలకు బీజేపీ అన్యాయం

**బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్**

దేవరకద్ర,మే 07 ప్రభాతవార్త : పాలమూరు పార్లమెం టరీ పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధిక బిసి జనాభా ఉన్న కూడా ప్రధాన రాజకీయ పార్టీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలను పూర్తిగా విస్మరించి అగ్రవర్ణాలకు టికెట్లు కేటాయించం జరిగిందని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌సాగర్ అన్నారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకొని బిసి సమాజ్ అన్ని నియోజవర్గ కేంద్రాల్లో అన్ని కులసంఘాలు, ప్రజా సం ఘాలతో కలిసి సమావేశాలు నిర్వహించి ఈ పార్ల మెంట్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో చర్చిం చుకోవడం జరిగిందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధిక బిసి జనాభా ఉందని దాంట్లో అత్యధికంగా సగర (ఉప్పర) ఓటర్లు ఉన్న నియోజకవర్గం తెలంగాణలోనే దేవరకద్ర నియోజకవర్గం అని అటువంటి నియోజకవర్గంలో గతకొన్ని ఏళ్లుగా బిజెపి పార్టీలో ఉంటూ రాష్ట్రస్థాయి పదవిలో ఉన్న ఎగ్గని నరసింహులు పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా పేరు గడించడం జరిగిందని అదేవిధంగా ఇదే సామాజిక వర్గానికి చెందిన మీర్‌పేట్ కార్పోరేటర్ దేవరకద్ర బాలన్న కూడా నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ పార్టీలో తనవంతుగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలియజేస్తూ పై ఇద్దరిని కాదని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని, ఒక్కరోజు ముందు పార్టీలో చేరిన అతనికి దేవరకద్ర బిజెపి అసెంబ్లీ టికెట్‌ఇచ్చి అగ్రవర్ణ ఆధిపత్యానికి నిదర్శనంగా నిలిచిన వ్యక్తి ప్రస్తుత పాలమూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి పరిణామాలతో భారతీయ జనతా పార్టీ బిసిలలో తీవ్ర వ్యతరేకతను మూటకట్టుకున్నదని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిసి కుల సంఘ ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఈ సారి బిజెపి ఓటమి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో బిసి బిడ్డలకు అవకాశం ఇస్తే భవిష్యత్తులో తమ ఉనికికే ప్రమాదం అని భావించి ముందస్తుగా అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకుండా అడ్డుకొని పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తులకు టికెట్లు ఇచ్చి బిసిలకు అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల చివరి రోజు వరకు బిసిలకే టికెట్లు మీకే టికెట్ అంటూ నమ్మించి మోసం చేసిన వ్యక్తి డికె అరుణ అని శ్రీనివాస్‌సాగర్ అన్నారు. అవకాశం ఉన్నప్పుడు ఒకలాగా అవకాశం తీరాక ఇంకోలాగా ఉంటూ నియోజకవర్గంలోని బిసి ప్రజలను మోసం చేయలేరని, అవకాశం కొరకు ఎదురు చూస్తున్నామని సరైన సమయంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కనీసం బిసిలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఒంటెద్దు పోకడలతో వెళుతూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళుతున్న మీకు బిసి సమాజం నుంచి వ్యతిరేకత కూడగట్టుకున్నారని శ్రీనివాస్‌సాగర్ అన్నాడు. కార్యక్రమంలో బిసి నాయకులు మెదరి రమేష్, బోయ కురుమయ్య, నాగేష్‌గౌడ్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బిసి సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం. శ్రీనివాస్ సాగర్